నవభూమి
www.navabhoomi.in
6 హైదరాబాద్
గురువారం
20 మార్చి 2025

# డ్రైనేజింగ్ కాలువ పనులు వేగవంతం చేయాలి కలెక్టర్ మహేష్ కుమార్

**ఉప్పలగుప్తం (నవభూమి):** ఉప్పలగుప్తం మండలం కూనవరం ప్రధాన మురు గు కాలువ డ్రేజింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని కూనవరం ప్రధాన మురుగు కాలువ రాఘవలతోట నుండి గచ్చకాయలపొర వరకు డ్రెజ్జింగ్ పనులను జిల్లా కలెక్టర్ పడవలో పయ నించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రెజ్జింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి భవిష్యత్తులో పంట పొలాలకు ముంపు బెడద నివారణకు పటిష్ట మైన చర్యలు గైకొనాల న్నారు. అదేవిధంగా దెబ్బతిన్న మురుగు కాలువలు పంట కాలు వల గట్లను ఆయన పరిశీలించి గట్లు దిగువకు జారిపోకుండా జియో టెక్స్టైల్ మ్యాట్లను జియో సింథటిక్ పద్ధతిని వినియోగించే విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనుసం ధానంతో ప్రతిపాదనలు చేయాలని డ్రైనేజీ విభాగ ఇంజనీర్ల కు సూచించారు. పంట కాలువలు మురుగు కాలువల గట్లు లూజ్ సాయల్ మూలంగా దిగువకు జారిపోకుండా ఉండేందుకు వివిధ లేయర్లను శాస్త్రీ య సాంకేతికతను జోడిస్తూ పది కాలాల పాటు మన్నిక ఉండేలా నిర్మాణాల కొరకు ఇకపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన ఇంజనీర్లకు సూచించారు ఈ కార్యక్ర మంలో డ్రైనేజీ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం వి వి కిషోర్, జూనియర్ ఇంజనీర్ సునీతా దేవి ,తాసిల్దార్ వి ఎస్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి సమస్య పరిష్కారం చేయాలి: సిపిఎం




**మాడుగుల మార్చి 19 నవభూమి :**మాడుగుల : మండలం లోని జాలంపల్లి పంచాయతీలో శివారు సిరిపూరం గిరిజన గ్రామానికి మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మాడుగుల మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి , వ్యవసాయ కార్మిక సంఘం కే.భవాని పాల్గొని , అనంతరం వారు మాట్లాడుతూ సిరిపూరం గిరిజన గ్రామానికి మంచి నీటి కష్టాలు తప్పడం లేదని ఇది వరకు ఇంటింటి కోలాయి మంజూరు చేశారని అన్నారు. గ్రామంలో రిగ్గుతో రంధ్రం కోయగా నీరు పడిందని కొళాయిలు ఏర్పాటు చేసి పైపులైన్ ద్వారా వాటర్ ట్యాంక్ కట్టించి నీరు అందించడం జరుగుతుందని అధికారులు తెలిపారని , ఇప్పటివరకు ఇంటింటి కొళాయిలు మా గ్రామానికి ఏర్పాటు చేయలేదని మంచి నీరు మోటార్ కూడా వేయలేదని ఇంటింటి కొలాయి లేక పోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి సిరిపురం గ్రామానికి మంచినీరు అందించే విధంగా చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెదల రాధ, కోర్రా బీమెసులమ్మ , చెదల కృష్ణ , సిత్రాల సన్యసి రావు , కిల్లో కాంతమ్మ కిల్లో సత్తిబాబు కోర్రా సుందర రావు తదితరులు పాల్గొన్నారు.

# మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**మాడుగుల మార్చి 19 నవభూమి :**మాడుగుల : మండలంలోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.అనకాపల్లి జిల్లా ఆర్ ఎం బి ఈ ఈ విద్యాసాగర్ , ఆర్ ఎం బి డి ఈ , ఆర్ ఎం బి జె ఈ లు ముగ్గురు కలిసి బుధవారం అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగాఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని ఆశీర్వదించి , అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు , ముమ్మిన రమణ బాబు ఎంపీటీసీ , రాయపురెడ్డి కొండలరావు , పడాల అప్పల నాయుడు , జాజి మొగ్గల చిరంజీవి , జొన్నపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే గిరిజనుల అభివృద్ధి : ఎరిక్షన్ బాబు





**యర్రగొండపాలెం-నవభూమి :**యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన గిరిజనులకు పౌష్టికాహార పంపిణి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు.ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం లోనే చెంచులకు న్యాయం జరుగుతుందని, వైసీపీ హయాంలో 5 సంవత్సరాలుగా ఐ టీ డీ ఏ ను గాలికి వదిలేశారని, ప్రతి గిరిజనులకు చంద్రబాబు ప్రభుత్వంలో మేలు జరిగేలా చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే గిరిజన గూడెలలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్.చొరవతో వెలుగులు నింపామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులకు ఎలక్ట్రిక్ టూల్ కిట్లు, గిరిజనులందరికి పౌష్టికాహార కిట్లు అందజేశారు. గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎరిక్షన్ బాబు తెలిపారు.కార్యక్రమంలో పి . ఓ.వెంకట శివ ప్రసాద్ , ఏ పి ఓ సురేష్ కుమార్ , అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

# రెండో రోజు ప్రశాంతంగా పది పరీక్షలు



**మామిడికుదురు .మార్చి19. నవభూమి** .మామిడి కుదురు మండలం పరిధిలోని ఆరు పరీక్ష కేంద్రాల్లో రెండో రోజు బుధవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి మొత్తం 10 49 మంది విద్యార్థులకు 10 34 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈఓ వెంకన్న బాబు తెలిపారు 15 మంది పరీక్షలకు హాజరు కాలేదని 10 46 మంది రెగ్యులర్ విద్యార్థులకు 10 34 మంది హాజరు కాగా 12 మంది హాజరు కాలేదని ప్రైవేటు. విద్యార్థులు ముగ్గురు హాజరు కాలేదని తెలిపారు

# అనకాపల్లి జిల్లా నెత్తిన కుంపటి పెట్టొద్దు



**మాడుగుల మార్చి 19 నవభూమి :**అనకాపల్లి జిల్లా నెత్తిన అను కుంపటి పెట్టొద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో అణు విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నేషనల్ థర్మల్ కార్పొరేషన్ (ఎన్టీపిసి) ద్వారా 2 వేల ఎకరాల భూమి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు వార్తలు వచ్చాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ ప్రతిపాదనలను విరమించుకు నేట్లు రాష్ట్ర ప్రభుత్వం కోరాలని డిమాండ్ చేసారు.ఇప్పటికే శ్రీకాకుళం జిల్లా కొవ్వాడ అణు విద్యుత్ ప్లాంట్ నిర్మాణంతో ఆంధ్ర ప్రజానీకం తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని తెలిపారు.నేడు అనకాపల్లి జిల్లాలో అణు విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి ప్రతిపాదనలు వచ్చాయని తెలిసి ఈ ప్రాంతం ప్రజలందరూ తీవ్ర భయాందోళనకు గురౌతున్నారని తెలిపారు.అణు విద్యుత్ ప్లాంట్ ఎంత ప్రమాద కరమైనదో ప్రభుత్వం గుర్తించాలని కోరారు. అంతర్జాతీయంగా రష్యాలో చెర్నోబిల్లో, అమెరికాలో ఐస్లాండ్, 2011లో జపాన్ లోని ఫుకుషిమా లో అణు ప్రమాదాలు తరువాత ప్రపంచ దేశాలన్నీ అణు విద్యుత్ కేంద్రాలు ఆలోచనలను విరమించుకున్నాయని తెలిపారు. అమెరికా తమ దేశంలో ఉన్న 4 అణు విద్యుత్ కేంద్రాలను మూసివేసిందని , ఈ నేపథ్యంలో అనకాపల్లి జిల్లాలో న్యూక్లియర్ ప్లాంట్ నిర్మాణానికి అనుమతులు అంటే ఆంధ్ర రాష్ట్రం మొత్తం పెను ప్రమాదం లోకి నెట్టబడు తుందని తెలిపారు.గాలి, నీరు,పర్యావరణం పై తీవ్ర ప్రమాదం పడుతుందని తెలిపారు.ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఈస్టర్ నేవల్ కమాండ్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ హిందూస్థాన్ షిప్యార్డు, నేవల్ డాక్యార్డు, విశాఖపట్నం, గంగవరం పోర్టులు, ఎన్టీపిసి, బార్క్,ఫార్మా పరిశ్రమలు, ఎస్ఇజెడ్, ఎన్ఎబి వంటి కీలకమైన రంగాలు, పరిశ్రమలున్నాయని తెలిపారు.అణు ప్రమాదం సంభవిస్తే క్షణాల్లో ఈ ప్రాంతం విధ్వంసం అవు తుందని అన్నారు.అణు ప్రమాదం యొక్క తీవ్రత 80 కిలో మీటర్లు వరకు వుంటుందని పర్యావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారని తెలిపారు.30 కిలో మీటర్లు పరిధిలో అణు ధార్మిక ప్రభావం వుంటుందన్నారు. ప్రజల జీవితాలపై దుర్భర ప్రభావం పడుతుందని తెలిపారు.ఇప్పటికే సముద్ర తీరమంతా ఫార్మా కంపెనీలతో కలుషితమైంది. సాంప్రదాయ మత్స్యకారులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని తెలిపారు.1984 లో భోపాల్ లో జరిగిన ఘోర గ్యాస్ ప్రమాదంలో వేలాది మంది ప్రజలు దీర్ఘకాలిక వ్యాదుల తో అక్కడ బాధ పడుతూనే వున్నారని తెలిపారు.ఈ ప్రమాద దుర్ఘటన వల్ల కలిగిన నష్టాన్ని పూడ్చు కోవాలంటే వందల సంవత్సరాలు పడుతుందని తెలి పారు.దాని యొక్క అనుభవం తెలియజేస్తుందిని తెలిపారు.2020 లో విశాఖ జిల్లా లో పాలిమర్స్ విష వాయువుల లీకేజీ ప్రమాదం ఎంత విషాదం సృష్టించిందో మనందరికీ విధితమేనని తెలిపారు.2024 ఆగష్టు 21 న అచ్యుతాపురం ఎస్ఇ జెడ్లో ఎసెన్షియా ఫార్మా ప్రమాదంలో 17 మంది మరణించి, 39 మంది క్షతగాత్రులయ్యా రని తెలిపారు.ఇలాంటి ఘటనలు అనేకంగా జరుగుతున్నాయని వీటితో పోల్చుకుంటే అణు విద్యుత్ తీవ్రమైన రేడియేషన్ కలిగి వుంటుందన్నారు.క్యాన్సర్, ఎక్యూట్ రేడియోషన్ సింద్రోమ్, ఎనీమియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి అని తెలిపారు.ఇలాంటి నేపథ్యంలో దేశ భద్రతా పరంగాను, ప్రజల ఆరోగ్యం, జీవనోపాధి దృష్ట్యా అణు విద్యుత్ ప్లాంటు భూములు కేటాయించరాదని కోరారు. విద్యుత్ పెంపుకు సోలార్, విండో, పంపుడ్ స్టోరేజ్,పర్యావరణ రహిత గ్రీన్ ఎనర్జీ వంటి అనేక ప్రత్యామ్నాయ మార్గాలు వుండగా విషతుల్యమైన అణు విద్యుత్ ప్లాంట్ కు అనుమతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దని అనకాపల్లి జిల్లా ప్రజలు నెత్తిన అణు కుంపటి పెట్టొద్దని వెంకన్న డిమాండ్ చేసారు.

# విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు




**కొత్తపేట, మార్చి 19 నవభూమి:**పారా సంస్థ వారి ఆధ్వర్యంలో, కొత్తపేట భవిత కేంద్రము నందు కేర్ గివెర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను విభిన్న ప్రతిభావంతుల కోఆర్డినేటర్ బడుగు మహిమ రావు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ ప్రతిభావంతుల పిల్లల తల్లితండ్రులకు వారి యొక్క పిల్లలను ఏ విధముగా వారి కాళ్ళ మీద వారు నిలబడేలా ఎలా తయారు చేయాలి, రోజువారి కాలకృత్యాలు వారంతట వారే చేసుకునేలా పిల్లలను ప్రోత్సహించాలి అనే విషయమై ఆయన వివరిస్తూ తల్లితండ్రులతో ప్రాక్టీస్ చేయించడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభా వంతుల హక్కుల ఆక్టివిస్ట్ బడుగు సుబ్బాయమ్మ గారు రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యి విభిన్న ప్రతిభావంతులకు ఉన్నటువంటి హక్కులు మరియు సంక్షేమ పథకాల కొరకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ఐ ఈ కోఆర్డినేటర్ గారు ఎం వివి సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక విద్యను పిల్లల అందుకోవడంలో తల్లిదండ్రులు సహకరించాలన్నారు. తదుపరి ఈ కార్యక్రమానికి, ఎంపిడిఓ పి. ఎస్. నరేష్ కుమార్ గారూ, మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లల విషయంలో సమస్యలను పరిశీలించిపై స్థాయి అధికారులకు ఈ సమస్యలను తెలియపరచడానికి తన వంతు బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.చివరగా డాక్టర్ ఎన్ సంగీత గారు ఫిజియోథెరపీ యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేశారు.అనంతరం పారా అడ్మినిస్ట్రేటర్ జి.సింహారాయులు గారి చేతుల మీదుగా పిల్లలకు కావలసి టిఎల్ఎం కిట్,తులసీధర్ అనే పిల్లవాడికి వీల్ చైర్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఈ ఆర్పి టీచర్స్, సత్యనారాయణ, వేంకటేశ్వర రావు కొత్తపేట బ్లాక్ కోఆర్డినేటర్ ఐశయ్య గారు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అనంతలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు

◆ ఇందుకోసం అవసరమైన భూసేకరణ చేపట్టాలి ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,





**అనంతపురం, మార్చి 19 : నవభూమి :**జిల్లాలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయనుండగా, ఇందుకోసం అవసరమైన భూసేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయం వద్దనున్న భూమిని, సెంట్రల్ యూనివర్సిటీ అడ్మిన్ బిల్డింగ్ ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ల్యాబ్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతోందని, ఇందుకోసం అవసరమైన భూసేకరణ చేపట్టాలన్నారు. రాయలసీమకు సంబంధించి అనంతలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సెంటర్ కోసం నగరంలో ఎక్కడెక్కడ స్థలం ఉంది అనేది పరిశీలించాలని, 24 గంటల్లోగా స్థల పరిశీలన చేయాలని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి, సర్వే ఏడి, తహసిల్దార్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.లిఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ హెచ్.సుదర్శన్ రావు, సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.కోరి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, తహసిల్దార్ హరికుమార్, మండల సర్వేయర్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

◆ సింహపురి ఉగాది మహోత్సవ సమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ సివి సుబ్రహ్మణ్యం




**నెల్లూరు,మార్చి 19,(నవభూమి)::** సింహపురి ఉగాది ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని శివాజీ సెంటర్ దగ్గర వెలిసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నామని.. మార్చి 30వ తేదీన జరిగే ఉగాది మహోత్సవంలో వందలాదిమంది భక్తులు పాల్గొని... ఉగాది మహోత్సవాలను విజయవంతం చేయాలని సింహపురి ఉగాది ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ సి వి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు.నెల్లూరు నగరంలోని టీవీఎస్ కళ్యాణ సదన్ లో మార్చి 30వ తేదీన జరిగే విశ్వావసు నామ సంవత్సర ఉగాది మహోత్సవం గోడ, కరపత్రాలను సింహపురి ఉగాది ఉత్సవ సమితి సభ్యులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మార్చి 30వ తేదీన జరిగే విశ్వవసు నామ సంవత్సర ఉగాది మహోత్సవానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సర్వేపల్లి అజయ్ కుమార్, కాంట్రాక్టర్ గంటా రమణయ్య,రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయ కుమార్ రెడ్డి,రిటైర్డ్ అడిషనల్ జాయింట్ కలెక్టర్ చల్లా పెంచలరెడ్డి,శుభమస్తు షాపింగ్ మాల్ అధినేత భయ్యా రవి లు పాల్గొంటారని తెలియజేశారు.మరి ముఖ్యంగా ఉగాది మహోత్సవానికి పంచాంగ శ్రవణం,హంపి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీమహా స్వామి పాల్గొంటారని.. వందలాది మంది భక్తులు పాల్గొని.. స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రత్యేక పూజలుతో పాటు సాంస్కృత కార్యక్రమాలు ఉంటాయని.. వందలాది మంది భక్తులు పాల్గొని.. తీర్థ ప్రసాదాలు స్వీకరించి.. విశ్వవసు నామ సంవత్సర ఉగాది మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.ముఖ్య కార్యక్రమ సమన్వయకర్త పి సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ సింహపురి ఉగాది ఉత్సవ సమితి నూతన కార్యవర్గ కమిటీని ప్రకటించారు.గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ సి వి సుబ్రహ్మణ్యం, గౌరవ సలహాదారులుగా ఆడిటర్ సి వి సుబ్రహ్మణ్యం,పిట్టి సత్య నాగేశ్వరరావు, అధ్యక్షులుగా బిఎస్ రంగరాజన్,కార్యనిర్వాహక అధ్యక్షులుగా టీవీఎస్ సత్రం మేనేజింగ్ ట్రస్టీ దేశభట్ల ఫణి రత్నం,ప్రధాన కార్యదర్శులుగా వి హర్షవర్ధన్,జగన్ ల తోపాటు పలువురు ప్రత్యేక ఆహ్వానితులుగాను,కమిటీ సభ్యులుగాను ఉగాది మహోత్సవం విజయవంతం చేసేందుకు పనిచేస్తారని ప్రకటించారు.ఈ కార్యక్రమంలోబి నాగలక్ష్మి ఉమాదేవి జయలక్ష్మి నీలి రాఘవ, కెవి సుబ్రహ్మణ్యం,భాస్కరరావు, బాలసుబ్రహ్మణ్యం, మధుసూదన్,పలువురు ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీ సేవలు అభినందనీయం..నారా శేషు





**నవభూమి :**అపెదవేగి మండలం నడిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అడ్వాంట కంపెనీ కంపెని వారు నిధుల ద్వారా కంప్యూటర్ ప్రింటర్ మరియు ఐరన్ బీరువాలు ఇతర సామాగ్రిని ఏలూరు జనసేన నాయకులు శ్రీ నారా శేషు ద్వారా స్కూల్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ నారా శేషు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలు లాభాల్లో కొంత భాగం ఈ విధంగా గ్రామాల్లో ఖర్చుపెట్టడం అది విద్యాలయాలకు కేటాయించడం ఎంతో అభినందనీయం అని అడ్వాంట కంపెనీ వారిని ప్రశంసించారు. అలాగే ఈ కార్యక్రమానికి ఒక విశిష్ట అతిథిగా హాజరైన శ్రీ నారా శేషు వారి వంతుగా వారి లి(%చీ% ఫౌండేషన్)లి ద్వారా పాఠశాలకు చెందిన క్రీడా సామాగ్రిని పాఠశాలకు ప్రకటించి వెనువెంటనే ఇవ్వడం జరిగింది. తమ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రిని అందజేసిన, అడ్వాంట కంపెనీ వారికి , కృష్ణ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత శ్రీ నారా శేషు గారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది మరియు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు మరియు గ్రామ సర్పంచ్ శ్రీమతి మేక అప్పాయమ్మ గారు శ్రీ ఇళ్ల శ్రీనివాస్ గారు స్కూల్ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు...

# టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్‌కు ఘన స్వాగతం

## పలికిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్



**దెందులూరు మార్చి 19 నవభూమి :**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా దెందులూరు నియోజకవర్గంలో పర్యటించిన రాష్ట్ర విద్య మరియు ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్‌కి పెదపాడు మండలం అప్పన్న వీడులోని హనుమాన్ జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద నియోజకవర్గ కూటమి నాయకులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు..అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో మంత్రి శ్రీ నారా లోకేష్ మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తో కలిసి దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి , జిల్లా ఎస్పీ శ్రీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ సహా పలువురు కోటమి నాయకులు ప్రభుత్వ శాఖల అధికారులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు...

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన శ్రీరామ వరం గ్రామ సర్పంచ్ కామిరెడ్డి నాని బాబు



**దెందులూరు మార్చి 19 నవభూమి :**తాడేపల్లి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాయంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.దెందులూరు నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను జగన్‌కి వివరించడం జరిగింది.వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై కూటమి ప్రభుత్వం నాయకులు బనాయిస్తున్న అక్రమ కేసులు గురుంచి జగన్‌కి వివరించడం జరిగింది .దెందులూరు నియోజకవర్గం లో కొఠారి అబ్బయ్య చౌదరి ఆద్వర్యంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని వై యస్ జగన్మోహన్ రెడ్డి సూచించడం జరిగిందని శ్రీరామవరం గ్రామ సర్పంచ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు కామిరెడ్డి నాని బాబు తెలిపారు.అబ్బయ్య చౌదరి కి అండగా నిలబడి ఈసారి దెందులూరు నియోజకవర్గం లో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేస్తాం అని వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తెలియచేయడం జరిగింది.

నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
గురువారం
20 । మార్చి 2025

# 'మన్యం' అభివృద్ధే లక్ష్యంగా..



**పార్వతీపురం-నవభూమి :** గత వైసీపీ సర్కారు ప్రభుత్వం ఎంతో హడావుడిగా జిల్లాలను ఏర్పాటు చేసింది. మౌలిక వసతులపై మాత్రం దృష్టి సారించలేదు. అభివృద్ధి పనులనూ చేపట్టలేదు. కేంద్ర సర్కారు నిధులను సైతం పక్కదారి పట్టించింది. దీంతో పార్వతీపురం మన్యం జిల్లా పేరుకే అన్న చందంగా మారింది. జిల్లావాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం 'మన్యం' ప్రగతికి చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ కింద పలు పనులు చేపట్టేందుకు భారీగా నిధులు మంజూరు చేసింది.ఇదీ పరిస్థితి..జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ. 208 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో సీసీ, బీటీ రహదారులు, కాలువలు, గోశాలలు తదితర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు రూ.174 కోట్లతో చేపట్టిన పనులు దాదాపు పూర్తయ్యాయి. మరో రూ. 34 కోట్లతో ప్రారంభించిన పనులు ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పూర్తి కానున్నాయని సంబంధిత అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో జోరుగా అభివృద్ధి పనులు సాగుతుండడంతో జిల్లాలో ఎంతోమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. మరోవైపు ఇసుక కూడా ఉచితంగానే లభిస్తుండడంతో పలుచోట్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. దీంతో తాపీమేస్త్రిలు, కూలీలు, కళాసీలు, ఇటుకలు తయారీ చేసేవారికి చేతినిండా పని దొరుకుతోంది. ఇక సిమెంట్, ఐరెన్ దుకాణాలు కూడా కళకళలాడుతున్నాయి.

## కేజీబీవీలో 6,11 తరగతులకు ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోండి

### 22 నుండి ఏప్రిల్ 11 వరకు

### హెచ్‌ఎం రుక్సానా పర్వీన్ వెల్లడి



**పెద్దకడబూరు మార్చి 19 (నవ భూమి) :**పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విశ్వ విద్యాల యంలో 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను 6,11 తరగతుల్లో ప్రవేశాల కోసం బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్ఓ రుక్సానా పర్వీన్ బుధవారం తెలిపారు.ఆన్ లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయన్నారు.అనాథలు,బడి బయట పిల్లలు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ,బిపిఎల్ బాలికలు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఎంపికైన బాలికల ఫోన్ కు మెసేజ్ వస్తుందన్నారు.

## శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో శాంతి హెూమం

### ముఖ్య అతిథులుగా వైసిపి. టిడిపి నాయకులు హాజరు



**పెద్దకడబూరు మార్చి 19 (నవభూమి) :**పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో బుధవారం శాంతి హెూమం చేయించారు.ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి నైవేద్యం సమర్పించి శాంతి హెూమం గావించారు.ముఖ్య అతిథులుగా టీడీపీ యువనేత రామకృష్ణారెడ్డి,ఎంపీపీ శ్రీవిద్య, వైసీపీ నేతలు రామ్మోహన్ రెడ్డి,సాయి కిరణ్ రెడ్డి,నరవ విరూపాక్షి రెడ్డి,నరవ రాజశేఖర్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మండల ప్రజలు గ్రామ ప్రజలు క్షేమంగా ఉండాలని అలాగే పాడి పంటలు పండి కుటుంబాల్లో సంతోషంగా ఉండాలని శాంతి హెూమం చేయిస్తామన్నారు ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గమ్మ ఖడ్గమాలార్చన సేవలో ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబం

### కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారి దర్శనం

### కుమారుడు మణిహాస్ జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు



**అనంతపురం మార్చి 19 నవభూమి :**విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఖడ్గమాలార్చన సేవలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి కుమారుడు దగ్గుపాటి మణిహాస్ జన్మదినం సందర్భంగా బుధవారం అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వెళ్ల... ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఖడ్గమాలార్చిన సేవలో పాల్గొన్నారు. వేద మంత్రాలతో ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబసభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం చల్లగా ఉంటుందని ఆయన ఆకాంక్షించారు..

## ఫంక్షన్లలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే భారీ జరిమానాలు తప్పవు

### కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు,మార్చి 19, (నవభూమి)::** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో జరిగే వివాహ శుభకార్యాలు,పబ్లిక్ మీటింగులు, ఫంక్షన్ హాళ్లు, హెూటళ్ళు,వైన్ షాపులు,రెస్టారెంట్లలో ఏర్పాటు చేసే ఆహార పదార్థాల సరఫరాలో నిషేధిత సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను వినియోగిస్తే భారీ జరిమానాలు తప్పవని కమిషనర్ సూర్య తేజ హెచ్చరించారు.ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో వివరాలను తెలియజేస్తూ నగరవ్యాప్తంగా ఉన్న క్యాటరింగ్ నిర్వాహకులు, వెడ్డింగ్ ప్లానర్స్,ఇతర ఫంక్షన్ హాళ్ళ నిర్వాహకులు కార్యక్రమాల్లో భాగంగా వాటర్ బబుల్స్, డిస్పోజల్ ప్లాస్టిక్ గ్లాసులు, స్పూనులు,ప్లేట్లు,కవర్లు తదితర 120 మైక్రోన్లకన్నా తక్కువ స్థాయి గల సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను వినియోగించినట్లు తమ దృష్టికి వస్తే నిర్వాహకులకు లక్ష రూపాయల వరకు భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

### చంద్రబాబు స్వార్థ రాజకీయాలు వద్దు

# రైతుల ప్రయోజనాలు చూడండి

- పోలవరం ఎత్తు తగ్గించడం వల్ల ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల వారు తీవ్రంగా నష్టపోతారు
- హంద్రీనీవా లైనింగ్ పనుల వల్ల రైతుల పరిస్థితి అగమ్య గోచరం
- రాప్తాడు వైసిపి నేత మాజీ ఎమ్మెల్యే, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంత పురం మార్చి 19 నవభూమి :**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయాలు ప్రస్తుతం పక్కనపెట్టి పార్టీలకతీతంగా రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా హంద్రీనీవా ద్వారా అనంతపురం జిల్లా రైతులకు నీరు అందించాలని హంద్రీనీవా రెండవ దశ లైనింగ్ పనులు చేయకుండా చూడాలని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని లేకపోతే అనంతపురం ఉమ్మడి జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోతారని లైనింగ్ పనులు చేయడం వల్ల భూగర్భ జలాలు అడిగిండుతాయని దీంతో రైతులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి ఉందని , రైతులు కూలీలుగా మారే పరిస్థితి ఉందని వెంటనే లైనింగ్ పనులు ఆపాలని వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం విజయవాడలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిమాట్లాడుతూ...పోలవరం లైవ్ స్టోరేజిలో ఉండే 80 టీఎంసీల నీటిని కృష్ణా డెల్టాకు 40 టీఎంసీలు తరలిస్తే ఎగువ ప్రాంతాలైన రాయలసీమకు 40 టీఎంసీలు తరలిస్తామని 2014 -19 మధ్య పట్టిసీమ పూర్తి అయిన సందర్భంలో చంద్రబాబు చెప్పడం జరిగిందన్నారు.ఈరోజు 80 టీఎంసీల లైవ్ స్టోరేజీ లేకుండా...140 అడుగులకు ఫుల్ రిజర్వాయర్ లెవెల్ గా నిర్దేశిస్తూ కేంద్రానికి అండర్ టేకింగ్ ఇచ్చారు. దీన్నిబట్టి చూస్తుంటే పోలవరం ఒక బ్యారేజీ గా మార్చుతున్నారు. వరద సమయంలో మాత్రమే కుడి కాలువ, ఎడమ కాలువకు నీళ్ల తీసుకునే సౌలభ్యం మాత్రమే ఉంటుంది. వరదలు ఆగిపోయిన తర్వాత లైవ్ స్టోరేజ్ గా ఉండాల్సిన నీరు పోగొట్టుకునే పరిస్థితి నెలకొంది. దీనివల్ల ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు తీవ్రంగా నష్టపోతాయి.హంద్రీ నీవా కాలువ లైనింగ్ పనులు చేపడితే రానున్న రెండేళ్లలో కాలువ కింద ఉన్న గ్రామాల్లో భూగర్భజలాలు ఇంకిపోయి పంటలన్నీ ఎండిపోయే పరిస్థితి వస్తుంది.వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చిత్తూరు జిల్లాకు నీళ్ల ఇచ్చే ఉద్దేశంతో గాలేరు%-%నగరి కడప జిల్లా నుంచి రాయచోటి నియోజకవర్గం మీదుగా పుంగనూరు బ్రాంచ్ కాలువకు, బ్రాంచ్ కాలువకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను దాదాపు 3500 కోట్లతో తీసుకొచ్చారు. దాదాపు 1500 కోట్లు పనులు కూడా పూర్తయ్యాయి. కూటమి ప్రభుత్వం ఇక్కడ ఖర్చు చేస్తున్న 1000 కోట్లు అక్కడ ఖర్చు చేస్తే చిత్తూరు జిల్లాకు, కడప జిల్లాలోని రాయచోటి ప్రాంతానికి 20 టిఎంసిల నీరు నేరుగా వస్తాయి. దానికి కరెంటు ఖర్చు కూడా కాదు. రాయచోటి వరకు గ్రావిటీలోనే కాలువ ఉంది. ఈ కాలవ పూర్తి చేస్తే జగన్మోహన్ రెడ్డికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని చంద్రబాబు ఆలోచిస్తున్నారు.ఏటా గండికోటలో 25 టిఎంసిల నీళ్లు నిలువ ఉంటున్నాయి. వాడుకోలేక సముద్రంలోకి వదులుతున్నారు. వర్షాల ద్వారా నీళ్లు వచ్చినా ప్రతి ఏటా కుందునది నుంచి సోమశిల ప్రాజెక్టుకు నీళ్లు పోతున్నాయి. వాళ్లు కూడా వాడుకోక సముద్రంలోకి వదులుతున్నారు. ఆ నీటిని గండికోట ప్రాజెక్ట్ నుంచి గాలేరు%-%నగరి ద్వారా రాయచోటి మీదుగా చిత్తూరుకు ఇవ్వాలని జగన్మోహన్ రెడ్డి ఆలోచించారు. ఇప్పటికైనా చంద్రబాబు చిత్తూరు జిల్లాకు కడప జిల్లానుంచి తీసుకెళ్లండి.40 టీఎంసీల హంద్రీనీవా కాలువను జగన్మోహన్ రెడ్డి 63 టీఎంసీలు చేశారు. కర్నూలు జిల్లా మల్యాల నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు కాలవను వెడల్పు చేసేలా నిర్ణయించారు. అయితే ఈ ప్రభుత్వం కాలువ వెడల్పు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రైతుల ప్రభుత్వం అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు గత తొమ్మిది నెలల నుంచి రైతులకు చేసింది ఏమీ లేదన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లా రైతాంగాన్ని మోసం చేయడానికి లైనింగ్ పనులు మొదలు పెడుతున్నారని ఆ పనులను నిలుపుదల చేయకపోతే రైతులను సమకూర్చి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# సజావుగా పదో తరగతి పరీక్షలు

- పరీక్షా కేంద్రాలలో అందుబాటు లో అత్యవసర వైద్య సేవలు ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.
- అనంతపురం నగరంలో రాంనగర్‌లోని కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ పదవ తరగతి పరీక్షలను తనిఖీ చేసిన కలెక్టర్



**అనంతపురం, మార్చి 19నవభూమి :**పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలో కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఏ , బి పదవ తరగతి పరీక్షసెంటర్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు జిల్లాలో 135 పరీక్ష కేంద్రాలలో ఈరోజు జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష లకు 30,862 గాను 30,537 మంది హాజరు కావడం జరిగిందని, 325 మంది గైర్హాజర్ కావడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రవేట్విద్యార్థులు 32 మందివిద్యార్థులకు గాను 15 మంది విద్యార్థులు హాజరుఅయ్యారని, 17 మంది గైర్హాజర్ అయ్యారని తెలిపారు.జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు గాను 135 మంది చీఫ్ సూపరింటెండెంట్ల ను,30 సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులను , 07 ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులను,1403 ఇన్విజిలేటర్లు ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈరోజు జిల్లా మొత్తం 53 పరీక్షా కేంద్రాలను సందర్శన / తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు.-వేసవి కాలం ను దృష్టి ఉంచుకుని విద్యార్థులకు తాగునీటి వసతి తో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్ అందు బాటులో ఉంచి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అలాగే పరీక్షా కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, కాపీయింగ్ కు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలను సాధించవచ్చునని సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు డి.ఈ.ఓ ప్రసాద్ బాబు, అనంతపురం రూరల్ తాసిల్దార్ హరి బాబు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ పోర్టు, నౌకాశ్రయం ఏర్పాటు చేయండి

- కేంద్ర మంత్రికి మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి వినతి
- అభివృద్ధి,స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి
- మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్లకు కృతజ్ఞతలు ఎమ్మెల్యే ఏలూరి





**అమరావతి, మార్చి19 (నవభూమి)** చినగంజాం మండలంలోని మోటుపల్లి పెద గంజాం గ్రామాల మధ్య తీర ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ పోర్టు మరియు నౌకా తయారీ కేంద్రం స్థాపించాలని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ కు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నౌకాశ్రయం ఏర్పాటుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఇప్పటికే కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్, రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కు లేఖలు రాశారు. చిన్నగంజాం తీర ప్రాంతం పోర్టు నిర్మాణానికి అనువుగా ఉంటుందని అన్ని సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కేంద్ర మంత్రిని స్వయంగా కలిసి ఏలూరి రాసిన లేఖను సైతం అందజేశారు. తాజాగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా విజ్ఞాన్ భవన్ లో జరిగిన 4 వ జాతీయ సాగరమాల అపెక్స్ కమిటీ (%చీూాజ%) సమావేశంలో కేంద్రమంత్రికి గ్రీన్ ఫీల్డ్ పోర్టు మరియు నౌకా తయారీ కేంద్రం స్థాపించాలని కోరుతూ లేఖను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం చినగంజాం మండలంలోని మోటుపల్లి %-% పెద గంజాం గ్రామాల మధ్య తీర ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ పోర్టు మరియు నౌకా తయారీ కేంద్రం స్థాపించాలని కోరారు. ఈ పరిశ్రమల ఏర్పాటు ఆవశ్యకత అనుకూలత ఉందన్నారు. ఈ పరిశ్రమల ఏర్పాటుతో ఈ ప్రాంత అభివృద్ధితో పాటు, స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి పరిశ్రమలు ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు.దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన వెల్లడించారు. గ్రీన్ఫీల్డ్ పోర్టు నౌకాశ్రయం,తయారీ భారీ యూనిట్ ఏర్పాటుకు ముందడుగు పడటం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే దీని ఆవశ్యకత పై కేంద్రమంత్రికి ఇప్పటికే లేఖ రాశామని పేర్కొన్నారు. ఈ యూనిట్ ఏర్పాటుకు కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి కృషి చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరిశ్రమతో ఈ ప్రాంత రూపురేఖలు మారుతాయన్నారు. నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పర్చూరు నియోజకవర్గ దిక్సూచిగా మారుతుందన్నారు. వేలాది మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి ఉద్యోగ అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో పాటు పలు పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

## ఏపీ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2025 ఫలితాల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విజయకేతనం

### పురుషుల టీం పై మహిళల జట్టు గెలుపు...



**అనంత పురం మార్చి 19 నవభూమి :**టగ్ ఆఫ్ వార్ పోటీల్లో మహిళా ఎమ్మెల్యేలు సత్తా చాటారు. మొదట మహిళల విభాగంలో జరిగిన పోటీలో హెూం మంత్రి అనితా బృందం పై మంత్రి గుమ్మడి సంధ్యారాణి బృందంలో ఉన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,సవితా, పరిటాల సునీత , బండారు శ్రావణి ,అఖిల ప్రియా ఈ టీంలో విజయంసాధించారు. అదేవిధంగా పురుషుల జట్టు మహిళా జట్టు కి మధ్య టగ్ ఆఫ్ వార్ పోట్టి నిర్వహించారు. ఈ పోటీ హెూరాహెూరీగా సాగింది. పురుషుల జట్టు లో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు బృందంపై మంత్రి సంధ్యారాణి మహిళా ఎమ్మెల్యేల బృందం విజయం సాధించింది. ఈ క్రీడా పోటీల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తన సత్తా చాటారు. షటిల్ బ్యాడ్మింటన్ లో ప్రతాపం చూపిన పల్లె సింధూర రెడ్డి.పల్లె సింధూర రెడ్డి వర్సెస్ బండారు శ్రావణి మధ్య జరిగిన బ్యాడ్మింటన్ పోటీ అత్యంత హెూరా హెూరీ గా సాగింది .ఈ బ్యాడ్మింటన్ పోటీలో 15 పాయింట్లు పల్లె సింధూర 8 పాయింట్లు బండారు శ్రావణి సాధించింది. దీంతో పల్లె సింధూర రెడ్డి విజయం సాధించారు. ఉమెన్ డబుల్ బ్యాడ్మింటన్ లో భూమా అఖిలప్రియ పల్లె సింధూర రెడ్డి ఒక జట్టుగా ప్రత్యర్థి జట్టుగా ఆదితీ రెడ్డి బండారి శ్రావణి మధ్య పోటీ సాగింది. ఈ పోటీలో 15 పాయింట్లు పల్లె సింధూర రెడ్డి ,అఖిలప్రియ జట్టు, ఆదితి రెడ్డి , బండారి శ్రావణి 11 పాయింట్లు సాధించడంతో పల్లె సింధూర రెడ్డి భూమా అఖిలప్రియ జట్టు విజయం సాధించింది. త్రోబాల్లో పల్లె సింధూర రెడ్డి విజయం సాధించారు.

## అలవి వలలు వేసేవారిపై చర్యలు తీసుకుంటాము

### జేడీ నాగేశ్వరరావు



**ఆత్మకూరు నవభూమి :**నెల్లూరు జిల్లా సోమశిల జలాశయంలో నిబంధనలకు విరుద్ధంగా అలివి వలలు వేసే అక్రమ మత్స్యకారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు.ప్రాజెక్టు పరిధిలో లోతట్టు ప్రాంతంలో గురువారం అలవి వలలు వేశారని స్థానిక మత్స్యకారులు విలేకరులు ఆయన దృష్టికి దాంతో స్పందించిన ఆయన వారంలోపు మళ్లీ తాను ప్రాజెక్టు వద్దకు వస్తానని తెలిపారు.సోమశిల ప్రాజెక్టు ప్రాంతంలో యధావిధిగా నిషేధమైనటువంటి అలివి వలలు సుమారు 6 నుంచి 10 వలలు వేసి ఉన్నట్లు సమాచారం అందుకున్న మత్స్యకారులు అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. నిషేధమైనటువంటిఅలివి వలలు వేస్తూ దోచుకుంటున్నారని వారు వాపోయారు. అందు వలన మత్స్యకారుల జీవన%శ%ి కోల్పోతూ ఉన్నామని మత్స్యశాఖ జేడీ కి తెలిపారు. మత్స్యశాఖ జేడీ నిషేధం అయినటువంటి అలివి వలలు వేసే వారిపైకఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోమశిల జలాశయంలో కొత్తూరు, మెట్ట పూర్ణ పల్లి, వెంగలాయపల్లి తదితర ప్రాంతాల్లో భారీగా అలివి వలలు ఈరోజు వేశారని తెలిపారు. ఇప్పటికైన మత్స్యశాఖ అధికారులు స్పందించి అలివి వలలు వేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై విలేకరులు జెడి నాగేశ్వరరావు ఫోన్లో సంప్రదించి వివరణ కోరగా సోమశిల నుంచి తనకు ఎక్కువగా ఫోన్ కాల్స్ వస్తున్నాయని తెలిపారు. తనకు ఎక్కువగా ఫోన్ కాల్స్ చేయాల్సిన అవసరం లేదని అందరి ఫోన్స్ తాను రిసీవ్ చేసుకోలేనని తెలిపారు. మళ్లీ సోమశిల ప్రాజెక్టు వద్దకు వస్తానన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ ఆమోదంపై హర్షం

### చంద్రబాబు.. బివి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఎస్సీ కాలనీవాసులు

**ఎమ్మిగనూరు మార్చి 19 (నవభూమి):**ఎస్సీ వర్గీకరణ పై ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ ఆమోదం తెలపడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశంలో క్యాబినెట్ నిర్ణయించిన దాన్ని బట్టి ఎస్సీ వర్గీకరణ 59 ఉపకులాలను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఎస్సీ వర్గీకరణము అసెంబ్లీలో ఆమోదించి పార్లమెంటుకు పంపడం జరిగింది అందునుబట్టి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు అయినటువంటి నారా చంద్రబాబునాయుడు కి ఎమ్మిగనూరు శాసనసభ్యులు ఐనటువంటి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఎమ్మిగనూరు పట్టణ ఎస్సీ కాలనీలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి ఏడో వార్డు ఇంచార్జ్ అంబేద్కర్, టిడిపి టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరికోట శాలెం,మాట్లాడుతూ ఈ ఇంకా ఎన్నెన్నో ఇటువంటి ఇంకా ముందుకు పోవడానికి ప్రతి కులానికి బడుగు బలహీన వర్గాలకు సామూహిక స్థానం కల్పించినటువంటి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రాఘవేంద్ర శ్యాము రాజు శ్యాము చిన్న రాఘవేంద్ర కాంట్రాక్టర్ రాజు మీద కాంట్రాక్టర్లు పట్టణ ఎస్సీ కాలనీలో ప్రతి మహిళలతో పాటు ప్రతి ఒక్కరూ పాల్గొనడం జరిగింది.



## ఇబ్బందుల్లో జిల్లా విద్యార్థులు




**పార్వతీపురం-నవభూమి :** జిల్లాలోని ప్రతి మండలంలో జూనియర్ కళాశాలకు అనుబంధంగా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని గత వైసీపీ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటించింది. కానీ మాట తప్పింది. ఇచ్చిన హామీని గాలికొదిలేసింది. నూతన జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఏర్పాటు ఎంతో అవసరమైనా ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. దీంతో పేద విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. డిగ్రీ విద్య కోసం పొరుగు జిల్లాకు పరుగులు పెట్టాల్సి వస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుతం వారంతా రాష్ట్ర సర్కారుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.జిల్లాలో ఇలా..- పార్వతీపురం నియోజకవర్గ పరిధి బలిజిపేట మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కలగా మారింది. దీనిపై ప్రజాప్రతినిధులు ఇస్తున్న హామీలు నెరవేరడం లేదు. దీంతో ఈ మండలానికి చెందిన విద్యార్థులు డిగ్రీ విద్య కోసం విజయనగరం జిల్లా బొబ్బిలికి వెళ్లాల్సి వస్తోంది. దశాబ్దాలు గడుస్తున్నా పరిస్థితి మారకపోవడంతో స్థానికులు పెదవి విరుస్తున్నారు.సాలూరు కేంద్రంగా మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని గత వైసీపీ ప్రజాప్రతినిధులు ప్రకటించారు. దీనిపై ఉన్నత విద్యాశాఖ అధికారులు కూడా అప్పట్లో హడావుడి చేశారు. కానీ ఏర్పాటుకు అడుగులు పడలేదు. ఇక్కడ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తే సాలూరు పట్టణ, మండలంలో పాటు పాచిపెంట, మక్కువ, విజయనగరం జిల్లా రామభద్రపురం మండలాల విద్యార్థినులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.- కురుపాం నియోజకవర్గంలో కురుపాం, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, కొమరాడ మండల కేంద్రాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు లేవు. దీంతో ఆయా మండలాల విద్యార్థులు గుమ్మలక్ష్మీపురం, పార్వతీపురం వెళ్లి డిగ్రీ చదువుకోవాల్సి వస్తోంది.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోండి

**భూ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించి..**

**ప్రభుత్వ భూమిని కాపాడండి**

**బాధితుడు రాజమల్లి రమేష్**




**నెల్లూరు,మర్చి 19,(నవభూమి)::** నెల్లూరు రూరల్ మండల పరిధిలోని మట్టెంపాడు గ్రామ సర్వేనెంబర్ 3లో ఏ 395 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని.. ఆ భూమిని ఓ వ్యక్తి కబ్జా చేశాడని.. అతనిపై కఠిన చర్యలు తీసుకొని,ప్రభుత్వ భూమిని కాపాడి.. గతంలో నుంచి ఆ భూములను సాగు చేసుకుంటున్నా వారికి ఇవ్వాలని ఆమచర్ల గ్రామం బాధితుడు రాచమల్లి రమేష్ అధికారులకు కోరారు.నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్లో ఆయన సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు రూరల్ మండల పరిధిలోని మట్టంపాడు గ్రామంలో సర్వేనెంబర్ 3లో ఏ 395 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందన్నారు.ఆ భూమిలలో స్థానిక గ్రామ ప్రజలు కొంతమంది సాగు చేసుకుని జీవిస్తున్నారన్నారు.ఆ భూములకు సంబంధం లేని ఓ వ్యక్తి,అతని కుటుంబ సభ్యులు నకిలీ పత్రాలు సృష్టించారని ఆరోపించారు.చట్ట విరుద్ధంగా ఇచ్చిన నకిలీ పత్రాలను రద్దు చేసి.. భూ కుంభకోణం మీద విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంకనైనా ఉన్నత అధికారులు స్పందించి 502 ఎకరాలు పట్టాలను నకిలీ పత్రాలు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని,భూ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించి.. తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు పెంచలయ్య,ఎన్ రమేష్ నాయుడు,పి ధనుంజయ,కే జోసెఫ్, ఆమచర్ల గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కాలనీలో పర్యటించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్





**మణికేశ్వరం, మార్చి 19 (నవభూమి)** అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో బుధవారం గుండ్లకమ్మ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిహెచ్.విజయ జ్యోతి కుమారి పర్యటించారు. ఈ సందర్భంగా పునరావాస కాలనీలోని రోడ్లు, విద్యుత్, గృహ మరియు నీటి వసతి మొదలగు మౌళిక సదుపాయాలు గురించి గ్రామస్తులను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పెండింగ్ ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి మరియు ముస్లింలకు ఇళ్ల స్థలాలు, ఆర్ఆర్ ప్యాకేజీల గురించి గ్రామస్తులు ఆమెకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.నాగేశ్వరి, గ్రామ తెదేపా నేత కరిముల్లా, సర్పంచ్ నాగయ్య,మీరావలి,బడావలి,మేకల ఆదినారాయణ, బలరామిరెడ్డి, రామయ్య , మాధ్యూస్, ప్రసాద్, రఫీ,తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ఓ నిరుపేద కుటుంబానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చేయూత

**బాపట్ల-నవభూమి :** ఓ నిరుపేద కుటుంబానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చేయూతనందించారు. కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన దోమతోటి సందీప్ అనే యువకుడు ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ గత కొంతకాలం క్రితం విద్యుత్ స్తంభంపై విద్యుత్ షాక్ కు గురయ్యారు. సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఇటీవల మృతుని తల్లి ప్రజా విజ్ఞప్తుల వేదికలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. చలించి పోయిన జిల్లా కలెక్టర్ ఇరువురి అధికారులను విచారణకు ఆదేశించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు దయనీయంగా ఉండడం, కుటుంబానికి జీవనోపాధి లేక ఇబ్బంధులు పడటంతో ఎలాగైనా ఆ కుటుంబానికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మృతుని సోదరుడు దోమతోటి సునీల్ కుమార్ కు పొరుగు సేవల పద్ధతిలో ఉద్యోగాన్ని కల్పించి ఆ కుటుంబానికి అండచూపారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో కమాటీగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. తక్షణమే ఆ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ స్వయంగా సునీల్ కుమార్ కు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజదిబోరా, తదితరులు పాల్గొన్నారు.



### రుణాల మంజూరులో

## ప్రైవేటు బ్యాంకులు భాగస్వామ్యం కావాలి





**నెల్లూరు,మార్చి 19,(నవభూమి)::** ఎంఎస్ఎంఈ రుణాలతో అన్ని రంగాల ఆర్థిక పరిపుష్టి సాధ్యమని,ఎంఎస్ఎంఈ రుణాల మంజూరులో ప్రైవేటు బ్యాంకర్లు తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ కోరారు. బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం జేసీ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రైవేటు బ్యాంకర్లు లబ్ధిదారులకు రుణాల మంజూరులో బాగా వెనుకబడి వున్నారన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులతో పాటు ప్రైవేటు బ్యాంకర్లు కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు పూర్తి సహాయ సహకారాలు అందించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ముద్ర యోజన, పిఎంఈజిపి,ఎంఎస్ఎంఈ రుణాల మంజూరులో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ఎంఎస్ఎంఈ రుణాల మంజూరుతోనే ఆర్థిక స్వావలంబన,ఆర్థిక పరిపుష్టి సాధ్యమన్నారు.తద్వార అన్నిరంగాల్లో జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు.వ్యవసాయశాఖ, మత్సశాఖ,పశుసంవర్ధకశాఖల ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలను ఆయా బ్యాంకులకు అధికారులు పంపి వున్నారని,ఈ రుణాల మంజూరులో అశ్రద్ధ తగదన్నారు. ఆయాశాఖలకు సంబంధించిన ఒక అధికారిని నోడల్ అధికారిగా నియమించి డిపార్టుమెంటు ద్వారా మంజూరయ్యే రుణాలకు సంబంధించి బ్యాంకులతో సమన్వయం చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఎల్డిఎం,నోడల్ అధికారి సమన్వయంతో పనిచేసి బ్యాంకులతో సంప్రదించి లబ్ధిదారులకు రుణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో లబ్ధిదారులతో నిర్వహించే అవగాహన సదస్సులకు ఆయా శాఖల బ్యాంకు అధికారులు కూడా పాల్గొనాలని కోరారు.జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నందున రైసుమిల్లర్లకు బ్యాంకు గ్యారెంటీలు త్వరగా మంజూరు చేయాలని బ్యాంకర్లకు జేసీ సూచించారు.బీసీ, మైనార్టీ కార్పొరేషన్ రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలన్నారు.బ్యాంకర్లందరూ సమష్టిగా పనిచేసి రుణాలను సామాన్యులకు చేరువ చేయాలని కోరారు.లీడ్ డిస్ట్రిక్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ మాట్లాడుతూ ఈ త్రైమాసికానికి సంబంధించి రుణాల మంజూరులో మంచి ఫలితాలు సాధించినట్లు చెప్పారు. 426413 మంది రైతులకు రూ.8558 కోట్ల పంట రుణాలు (96శాతం),23513 మంది ఎంఎస్ఎంఈ లబ్ధిదారులకు 4095 కోట్లు (85శాతం),646840 మంది రైతులకు మొత్తం వ్యవసాయ రుణాలు రూ. 13988 కోట్లు (99శాతం),ప్రాధాన్యత రంగానికి సంబంధించి 701481మంది లబ్ధిదారులకు రూ.18569 కోట్లు (92శాతం) రుణాలు అందించినట్లు వివరించారు.ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్,నాబార్డు డిడిఎం బాబు,ఆర్బిఐ మేనేజర్ రాజేష్,పశు సంవర్ధక,మత్స్యశాఖ జెడిలు రమేష్నాయక్,నాగేశ్వరరావు,ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు,బీసీ కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి, మైనార్టీ కార్పొరేషన్ ఈడి హైపా ప్రభుత్వ,ప్రైవేటు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

### వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు

## బ్యాంకర్ల అధిక రుణాలు కల్పించాలి



**బాపట్ల - నవభూమి :** వ్యవసాయంపై ఆధారపడిన జిల్లాలోని రైతులకు బ్యాంకర్లు అధిక రుణ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలకు రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నందున నిరుపేదల జీవనోపాధి పెంచడానికి రుణ సౌకర్యం కల్పించాలన్నారు. బ్యాంకు అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు. నిరుపేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా రుణ పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం సూర్య ఘర్, చేనేతలకు ముద్ర రుణాలు, అన్ని విభాగాల కార్పొరేషన్ రుణాలు, కిసాన్ డ్రోన్స్, ఎన్ ఎల్ ఎం పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలన్నారు. గేదెల బీమా కొరకు పశుబీమా పథకం అమలుపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఉత్పత్తి రంగాల అభివృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అన్ని రంగాలకు కలిపి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగానికి రూ.10,054 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.9,321 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రూ.1,154 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.862 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.514 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.168 కోట్లు పంపిణీ చేశామన్నారు. మిగిలినవి ఇతర రంగాలకు రుణాలు అందజేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.13,444 కోట్ల రుణాలు పంపిణీ చేయాలని బ్యాంకర్లకు లక్ష్యాలు నిర్దేశించగా 93.50 శాతానికి చేరినట్లు వివరించారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.12,569 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. గడిచిన రెండు నెలలు, రానున్న 20 రోజుల్లో నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని తెలిపారు. కౌలు రైతులకు రూ.100 కోట్లు రుణాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 1. 89 లక్షల మంది కౌలు రైతులకు కార్డులు జారీ చేశామన్నారు. వారికి ప్రస్తుతం రూ.55 కోట్లు రుణం ఇవ్వగా, పంట రుణాలు అందించాలన్నారు. 7,900 చేనేత కుటుంబాలకు రుణ సదుపాయం కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పొదుపు మహిళా సంఘాలకు లక్ష్యం మేరకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. ముద్ర రుణాల మంజూరులో ప్రస్తుతం 44.40 శాతం లక్ష్యం కాగా, నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని పలు సూచనలు చేశారు. నిరుపేదల జోవనోపాధి వృద్ధి కలగాలంటే రుణాల లక్ష్యాలు మరింత అధికం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న అంశాలపై బ్యాంకర్లు దృష్టి సారించి సహకరించాలన్నారు. ఈ సమావేశం ఆర్.బి.ఐ ఎల్డీఓ అభిషేక్, నాబార్డ్ డీడీఎం రవికుమార్, ఎల్ డి ఎం శివకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో 149 కోట్ల రూపాయలతో

## 337 పనులు మంజూరు



**బాపట్ల-నవభూమి :** జలజీవన్ మిషన్ క్రింద జిల్లాకు 149 కోట్ల రూపాయ లతో337 పనులు మంజూరు అయ్యా యని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో డిస్టిక్ వాటర్ శానిటేషన్ మిషన్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ క్రింద ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులకు చెప్పారు. జిల్లాలోని సమగ్ర నీటి సరఫరా పథకాలను, త్రాగునీటి బోర్ల మరమ్మతులు చేపట్టడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలోని త్రాగునీటి పథకాలను మరమ్మత్తులు చేపడ్డానికి గుంటూరు ప్రకాశం జిల్లా పరిషత్ 15 ఆర్థిక సంఘం నిధులు ఎంత వచ్చాయి ఎంత విడుదల చేశారు అనే విషయాలను సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే త్రాగునీటి పథకాలకు బోర్ల మరమ్మత్తులకు గ్రామస్థాయిలో పంచాయతీలకు 15 ఆర్థిక సంఘం నిధులు ఎంత మంజూరు అయ్యాయిఅనే విషయాల పై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మరమ్మతులకు గురైన అంగన్ వాడి కేంద్రాలలో టాయిలెట్లను మరమ్మత్తులు చేపట్టడానికి ప్రతిపాదన తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలో మురుగునీటి కాలువల నిర్మాణా లకు గ్రామ పంచాయ తీకి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా మంచినీటి పథకాలను సాగర్ కాలువ ద్వారా పూర్తిస్థాయిలో నింపుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. సముద్ర తీరంలో 6 బీచ్ లు ఉన్నాయని వాటి వద్ద 10బయో టాయిలెట్స్ ను ఏర్పాటు చేయవలసిందిగా పంచాయతి అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ఎంపీడీఓ లు ప్రతిపాదనలు తయారుచేసి పంపాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీల్లో త్రాగునీరు కలుషితం కాకుండా ప్రతినెల మెడికల్ మెడికల్ అధికారులు వాటర్ టెస్టింగ్ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణనీటిసరఫరా శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ అనంత రాజు, జిల్లా పంచాయ తీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి, జిల్లావ్యవసాయ శాఖఅధికారి రామకృష్ణ,గుంటూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఓ కృష్ణ, ప్రకాశం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఓ బాలమ్మ తదితరులు పాల్గొన్నారు. ( బాపట్ల జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయం నుండి విడుదల చేయడమైనది.)

## కూనవరం డ్రెయిన్ డ్రెడ్జింగ్ పనులు పరిశీలించిన కలెక్టర్



**అమలాపురం .మార్చి 19:. (నవభూమి ప్రతినిధి) :** కూనవరం ప్రధాన మురు గు కాలువ డ్రేజింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఉప్పలగుప్తం మండల పరిధిలోని కూనవరం ప్రధాన మురుగు కాలువ లో డ్రెడ్జర్ ద్వారా జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించారు. రాఘవలపేట నుండి గచ్చకాయలపొర వరకు డ్రెజ్జింగ్ పనులను పడవలో పయ నించి పరిశీలించారు. డ్రేజ్జింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి భవిష్యత్తులో పంట పొలాలకు ముంపు బెడద నివారణకు పటిష్ట మైన చర్యలు గైకొనాల న్నారు. అదేవిధంగా దెబ్బతిన్న మురుగు కాలువలు పంట కాలు వల గట్లను ఆయన పరిశీలించి గట్లు దిగువకు జారిపోకుండా జియో టెక్స్టైల్ మ్యాట్లను జియో సింథటిక్ పద్ధతిని వినియోగించే విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనుసం ధానంతో ప్రతిపాదనలు చేయాలని డ్రైనేజీ విభాగ ఇంజనీర్ల కు సూచించారు. పంట కాలువలు మురుగు కాలువల గట్లు లూజ్ సాయల్ మూలంగా దిగువకు జారిపోకుండా ఉండేందుకు వివిధ లేయర్లను శాస్త్రీ య సాంకేతికతను జోడిస్తూ పది కాలాల పాటు మన్నిక ఉండేలా నిర్మాణాల కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన ఇంజనీర్లకు సూచించారు ఈ కార్యక్ర మంలో డ్రైనేజీ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం వి వి కిషోర్, జూనియర్ ఇంజనీర్ సునీతా దేవి ,తాసిల్దార్ వి ఎస్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌తో అబ్దుల్ అజీజ్ భేటీ


**తెలంగాణ నుంచి ఆంధ్రకు రావాల్సిన 55 కోట్లను త్వరితగతిన బదిలీ చేయండి.**

**ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించిన పాత రికార్డులు అప్పగించండి**



**నెల్లూరు,మర్చి 19,(నవభూమి):** హైదరాబాద్‌లోని నాంపల్లి దగ్గర ఉన్న తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనితో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, రాష్ట్ర విభజన లో భాగంగా భారత ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2015లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు వేర్వేరు వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు.ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డులో ఉన్న డిపాజిట్లు, పెట్టుబడులు, నగదు నిల్వలను ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డుకు బదిలీ చేయాలని గెజిట్ లో స్పష్టం గా పేర్కొందని తెలిపారు.ఆంధ్ర రాష్ట్రానికి రావాల్సిన కోట్ల రూపాయల నిధులు,రాష్ట్రానికి సంబంధించిన పాత రికార్డులు ఇప్పటివరకు అప్పగించలేదని తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు రావాల్సిన రూ. 55,49,44,123/- త్వరితగతిన బదిలీ చేయాలని కోరారు.అలాగే ఫైళ్లూ,సర్వే పత్రాలూ,జిల్లాల వారీగా గెజెట్లూ,బోర్డు తీర్మానాల ప్రతులూ,పాత రికార్డులన్నీ తమకు అందచేయాలని కోరారు. దీని పై తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.రంజాన్ పండుగ తర్వాత ఇరు రాష్ట్రాల వక్ఫ్ బోర్డ్ చైర్మన్ లు,బోర్డ్ సభ్యులు, అధికారులు కలిసి సమీక్షించి ప్రణాళిక రూపొందించి ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలకు పంపి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఇరువురు చైర్మన్ లు నిర్ణయించారు.

## శాంతి నగర్ ముస్లింల స్మశాన వాటికను పరిశీలించిన కమీషనర్



**బాపట్ల - వభూమి :** పవిత్ర రంజాన్ మాసం సందర్బంగాబాపట్ల పురపాలక సంఘ పరిధిలోనిశాంతి నగర్ నందు గల ముస్లింల స్మశాన వాటికను ఈ రోజు మధ్యాహ్నం మునిసిపల్ కమీషనర్ .జి.రఘునాథ రెడ్డి పరిశీలించారు.రంజాన్ పండుగ సమీపిస్తున్నందున స్మశాన పరిసరాలను శుభ్రం చేయించాలని మత పెద్దలు కమీషనర్ని కోరారు.సత్వరమే స్మశాన పరిసరాలను బాగుచేయాలనీ సంబంధిత అధికారులను కమీషనర్ ఆదేశించారు.వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి ,శానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్ గురువారం 20 మార్చి 2025

# వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**రాయచోటి-నవభూమి :** వేసవిలో వడదెబ్బకు గురికాకుండా వి ద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ పే ర్కొన్నారు. మంగళవారం ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మే రకు రాయచోటి పట్టణంలోని డైట్ ఉన్న త పాఠశాల విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మధ్యాహ్న సమయంలో విద్యార్థులు బయటకు వెళ్లకుం డా ఇళ్లలోపలే ఉండి హోమ్ వర్క్ చేసుకోవడం, చదువు కోవడం లేదా నిద్రపోవ డం చేయాలన్నారు. ఎండలో క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి ఆ టలు ఆడటం వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వడదెబ్బకు గురైన వారికి ఎక్కువగా జ్వరం, తలనొప్పి, నీరసం, కళ్లు తిరగడం, విరేచనాలు, వాంతులు, నోరు ఆరిపోవడం, అపస్మారక స్థితిలోకి వెళ్లడం, కలవరింతలు వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే చల్లటి, నీడ ప్రదేశంలోకి తీసుకెళ్లాలని, మెలకువలో ఉంటే ఉప్పు కలిపిన మజ్జిగ గానీ, ఓఆర్ఎస్ ద్రావణం గానీ తాగించాలన్నారు. చల్లటి నీటితో ముఖం కడగాలని, గాలి బాగా వచ్చే విధంగా ఫ్యాన కింద ఉండాలని, వీలైతే మాట్లాడిస్తూ ఉండాలన్నారు. అంతేగాక 108కి కాల్ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు తీసుకొని వెళ్లాలన్నారు. గంటగంటకు ఒక గ్లాస్ నీరు తాగాలని, ఇంటిలో కిటికీలు తెరి చి ఉంచాలని, నల్లని బట్టలు వేయరాదని, కద్దరు బట్టలు వదులుగా ఉన్నవి వేసుకోవాలని సూచించారు.

## మెడికల్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన డ్రగ్ ఇన్స్పెక్టర్ హరిహరతేజ



**పెద్దకడబూరు మార్చి 19 (నవభూమి):** పెద్దకడబూరు మండల కేంద్రంలోని పలు మెడికల్ దుకాణాలను ఆదోని డ్రగ్ ఇన్స్పెక్టర్ హరిహర తేజ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కొన్ని మెడికల్ షాపులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని వచ్చిన సమాచారం మేరకు తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ప్రజల రోగాలకు తగ్గట్లు ఇస్తున్న మందులపై ఆరా తీశారు. మెడికల్ షాపులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే కాలం చెల్లిన బంధువులు అమ్మకూడదని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకూడదని వారికి ఉపయోగపడే మందులే ఇవ్వాలని వారు తెలిపారు. ఎప్పటికప్పుడు ఎక్స్పైరీ డేట్ చెక్ చేసుకుని వచ్చిన రోగులకు సరఫరా చేయాలని అన్నారు.

## డ్రైనేజీ పూడికల పనులను వేగవంతం చేయాలి

### మునిసిపల్ కమిషనర్



**బాపట్ల – నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు ఈరోజు ఉదయం నుండి మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి పర్యటించారు. జి.బి.సి రోడ్డు భీమా వారి పాలెం వద్ద పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. ప్రతిరోజు వార్డుల నందు నిర్వహిస్తున్న పారిశుధ్యం గురించి కార్మికులనే నేరుగ అడిగి వివరాలు తెలుసుకున్నారు. పారిశుధ్యం మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలను గురించి శానిటరీ ఇన్స్పెక్టర్లతో చర్చించారు. దోమల బెడద విపరీతంగా ఉన్నందున వార్డుల నందు డ్రైనేజీల పూడికతీత పనులను వేగవంతం చేయాలన్నారు. డ్రైనేజీ పూడికతీత పనులకు ప్రత్యేకంగా నియమించిన సిబ్బందికి ద్వారా పట్టణంలో అన్ని వార్డుల నందు ఈ పనులు చేయించాలన్నారు. దైతావారి వీధి, పిల్లలమర్రి వారి వీధి నందు డ్రైనేజీ పూడిక తీత పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. రాజీవ్ గాంధీ కాలనీ నందు వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చికిత్సలయమును పరిశీలించారు. వీధి కుక్కల స్టెరిలైజేషన్ కు సంబంధించి స్నే యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వారికి కొన్ని సూచనలు చేసారు. వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ . కృష్ణా రెడ్డి ,శానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు , పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

## ఇసుకా గుంటలో పడి యువకుడు మృతి



**బాపట్ల-నవభూమి :** ఇసుకాసురల బరితెగింపుతో అడ్డగోలుగా అనుమతులు లేకుండా పచ్చని పంట పోలాల్లో ఇసుక తవ్వకాలు చేపట్టిన గుంటలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం కర్లపాలెం మండ లంలోని యాజలి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఇటీవల ఇసుకాసురులు పంట పోలాల్లో 20 నుంచి 30 అడుగల మేర ఇసుక తవ్వకాలు చేపట్టారు. దీంతో పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి నీటితో నిండిపోయాయి. గ్రామానికి చెందిన ఉన్నం ప్రవీణ్ (15) ఏళ్లు ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి మృతి చెందాడని తెలిపారు. చేతికి అందివచ్చిన కుమారుడు విగతజీవిగా ఉండటం చూసి తల్లిదండ్రులు భోరున విలపిస్తున్నారు. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. అధికారుల నిర్లక్ష్యం ఇసుకాసురలు అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు చేపట్టటం వలన ఓ వైపు పంటలు పండకపోగా మరో వైపు పశువులు చనిపోతున్నాయని ఆయా గ్రామస్తులు ఎన్నిసార్లు విన్నవించిన అధికారులు పెడచెవున పెడుతున్నారు. అధికారులు అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకుంటే గుంటల ఏర్పడేవి కావని అధికారుల నిర్లక్ష్యమే యువకుడి బలికి కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. మున్ముందు ఇసక తవ్వకాలు జరగకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## రూ.2 కోట్లతో ఈదరపల్లి వంతెన నిర్మాణం. కలెక్టర్

**అమలాపురం. మార్చ్19.( నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపించేందుకు చర్యలు చేపట్టామని కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ బుధవారం తెలిపారు అమలాపురంలోని ఈదరపల్లి వంతెన వద్ద రెండు కోట్ల రూపాయలు వ్యయంతో వంతెన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని దీనిపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన అమలాపురంలోని కలెక్టరేట్ ఆవరణలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించి పనులు నిర్వహణపై సిబ్బందికి సూచనలు తెలియజేశారు.




### మహిళను హత్య చేసిన కేసులో

# నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష



**బాపట్ల-నవభూమి :** మహిళ హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష రూ.10 వేలు జరిమాన విధిస్తూ బాపట్ల ఆరోవ అడిషనల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కె. శ్యాంబాబు తీర్పు వెలువరించారు. కృష్ణాజిల్లా మైలవరం మండలం చంద్రగూడెం గ్రామానికి చెందిన బోల్లిపోగు రాణి 10వ తరగతి వరకు చదివి 2012 సంవత్సరంలో గుంటూరులోని చైతన్య కళాశాలలో కేర్ టేకర్గా చేరారు. అక్కడే గారపాటి రాజశేఖర్ ప్రైవేట్ ఎలక్ట్రిషయన్గా పనిచేస్తు ఉండటంలో ఇద్దరికీ పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. ఈ విషయం తెలుసుకున్న చైతన్య కళాశాల అధికారులు ఆమెను తమ స్వగ్రామానికి పంపించారు. 2013 సంవత్సరంలో సంక్రాంతి పండుగ తర్వాత ఆమె గుంటూరులోని వికాస్ నగర్లోని ఎన్ఆర్ఐ కళాశాలలో స్టూడెంట్స్ ఇన్చార్జ్గా చేరారు. రాజశేఖర్ చైతన్య కళాశాల లోనే పనిచేస్తు ఉంటూ తమ సంబంధాన్ని కొనసాగించారు. ఆమె వివాహం చేసుకోవాలని అతడిని అడుగుతున్నప్పటికి ఆ ప్రతిపాదనను తిరస్కరిస్తూ వస్తున్నాడు. 2013 మార్చి 22వ తేదీన ఆమెను ఒప్పించి బాపట్ల మండలంలోని అడివి పంచాయతిలో మత్స్య శాఖకు చెంది శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్ సమీపంలోని ఏకాంత ప్రదేశానికి తీసుకువచ్చి ఆమెతో లైంగిక కోరికను తీర్చుకున్న తర్వాత, రాజశేఖర్ పదున్నైన ఆయుధంతో ఆమెను పొడిచాడు. ఆమె అతను బారి నుండి తప్పించుకుంటూ వస్తూ శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్లోని 3వ గది నుండి ముళ్ల పొదలపై పడి మరణించింది. మరుసటి రోజు 20 సం వయస్సు కలిగిన ఆడ మనిషి శవం మెడ వద్ద, గొంతు మీద గాయాలు కలిగి రక్తపు మడుగులో పడి వున్నట్లు అడివి పంచాయతి వీఆర్వో ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి బాపట్ల రూరల్ ఎస్.ఐ. కోటేశ్వరరావు హత్య కేసుగా నమోదు చెయ్యగా అప్పటి బాపట్ల రూరల్ సీఐ వై. రామారావు కేసు దర్యాప్తు నిర్వహించి ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వాగ్మూలం ఆధారంగా, నేరస్థలాన్ని పరిశీలించి సేకరించిన భౌతిక సాక్షాదారాలను విశ్లేషించి హత్యకు కారకులైన నేరస్తుడు నేరం చేసినట్లు నిరూపించి అరెస్ట్ చేశారు. అనంతరం నిపుణుల నివేదికను జతచేసి సంబంధిత కోర్టులో అభియోగ పత్రం దాఖలు చెయ్యడం జరిగింది. బాపట్ల ఆరోవ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ లో కేసు విచారణకు రాగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పీ రామాంజినేయులు పర్యవేక్షణలో బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ కె.శ్రీనివాస రావు, బాపట్ల జిల్లా కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ ఈశ్వర్, సెషన్స్ కోర్టు హెడ్ కానిస్టేబుల్ జి. శివయ్య లు సాక్షులు సరైన రీతిలో, నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి, సరైన సమయంలో కోర్టుకు హాజరు పరచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.శ్రీకాంత్ కోర్టులో వాదోపవాదాలు వినిపించి నిందితుడిపై మోపబడిన నేరాన్ని తగిన సాక్షాదారాలతో నిరూపించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అప్పటి పోలిస్ అధికారులను, సాక్షులు నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చిన బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ కె. శ్రీనివాస రావు, బాపట్ల జిల్లా కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ ఈశ్వర్, సెషన్స్ కోర్టు హెడ్ కానిస్టేబుల్ జి. శివయ్య లు, ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. శ్రీకాంత్ లను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. నేరం చేసిన వారికి న్యాయ స్థానంలో శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరిగినట్లు అవుతుందని, ఇటువంటి తీర్పులు వెలువడినప్పుడు నేరస్తులలో భయం అనేది ఏర్పడుతుందన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని ఈ తీర్పుతో రుజువైందన్నారు.

### వాటర్ పాకెట్లను తయారు చేస్తున్న కేంద్రాలను గుర్తించి..

# వెంటనే సీజ్ చేయండి

◆ స్వచ్ఛ సర్వేక్షణ్లో ఉత్తమ ర్యాంకుకై కృషి చేయండి ◆ కమిషనర్ సూర్య తేజ

**నెల్లూరు,మర్చి 19,(నవభూమి)::** దేశవ్యాప్తంగా ఉన్నత మున్సిపాలిటీల ఎంపికలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఉత్తమ ర్యాంకు సాధించేందుకు సిబ్బంది అందరూ కృషి చేయాలని కమిషనర్ సూర్య తేజ పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పారిశుధ్య విభాగం వారాంతపు సమీక్షలో భాగంగా శానిటేషన్ అధికారులు,వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ అభిప్రాయ సేకరణ కోసం నగరంలో ఓట్ ఫర్ వెబ్,ఓట్ ఫర్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను నగరవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలంతా స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో పాల్గొని,నిర్దేశించిన 10 ప్రశ్నలకు తమ అభిప్రాయాలను వెలిబుచ్చాలని కమిషనర్ కోరారు. డ్రైను కాలువలలో మురుగు నీరు సాఫీగా ప్రవహించేందుకు అవసరమైన చర్యలను సచివాలయాల వారీగా నివేదికలు అందించాలని సూచించారు. డివిజన్ల పరిధిలో డ్రైను కాలువల్లో మురుగు నిల్వ ఉండకుండా క్రమం తప్పకుండా పూడికతీత పనులను చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల ర్యాంపులు, కల్వర్ట్ లు, సివిల్ పనులు,మెష్ ఏర్పాటు,లెవెలింగ్ పనులకు సంభందించిన యాక్షన్ ప్లాన్ చేపట్టి డ్రైను కాలువల మురుగు ప్రవాహానికి అంతరాయం లేకుండా పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. నిషేధిత సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించి దైనందిన జీవితంలో ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీధి వ్యాపారాలు,దుకాణాల నిర్వాహకులు,హొటళ్ళు,రెస్టారెంట్లలో ప్లాస్టిక్ నిషేదించినట్లు తెలియజేసి,వాడకాన్ని నిరోధించాలని తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో నార,గుడ్డ సంచుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించి,పర్యావరణ హితమైన ఉత్పత్తుల వినియోగంతో చెత్తను తగ్గించవచ్చని పౌరులలో చైతన్యం కల్పించాలని సూచించారు. వాటర్ పాకెట్లను తయారు చేస్తున్న కేంద్రాలను గుర్తించి వాటిని వెంటనే సీజ్ చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ పరిధిలోని ఖాళీ స్థలాల యజమానులకు అవగాహన కల్పించి వారి స్థలాలను శుభ్రం చేయించే కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తోందని సిబ్బందిని కమిషనర్ అభినందనలు తెలిపారు. ఇతర స్థలాల యజమానులు కూడా ఈ విధానాన్ని ఆచరించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్,అమృత్ పథకం పి.డి. మాధురి, సూపెరెంటెండెంట్ సులోచన, శానిటరీ సూపర్వైజర్లు,ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు. పి. ఆర్. ఓ. నెల్లూరు నగరపాలక సంస్థ..





# బొడ్డుపల్లి వెంకట శివకుమార్కు పీహెచ్డీ డాక్టరేట్ డిగ్రీ

◆ తండ్రి ఆశయాలు కొనసాగిస్తున్న తనయుడు



**బాపట్ల నవభూమి :** దేశంలోనే అత్యుత్తమ ప్రతిష్టాత్మకమైన విశ్వ విద్యాలయాల్లో ఒకటైన బిట్స్ పిలాని విశ్వవిద్యాలయం హైదరాబాద్ కేంద్రం నుండి బాపట్ల కు చెందిన బొడ్డుపల్లి వెంకట శివ కుమార్ పి హెచ్ డి డాక్టరేట్ డిగ్రీ పట్టాను అందుకున్నారు. బాపట్ల పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డులోని బొడ్డుపల్లి వారి వీధికి చెందిన రిటైర్డ్ పంచాయతీరాజ్ శాఖ అధికారి బొడ్డుపల్లి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, సత్యవతిలా పెద్ద కుమారుడు బొడ్డుపల్లి వేంకట శివకుమార్ ఆచార్యులు డాక్టర్ కె వి జి చంద్రశేఖర్ పర్యవేక్షణలో "డిజైన్, సింథసిస్ అండ్ బయలాజికల్ ఎవాల్యూషన్ ఆఫ్ నైట్రోజన్ బేస్డ్ హేటిరో సైకిల్స్ యాజ్ యాంటీ ట్యుబర్కులర్ ఏజెంట్స్" అనే అంశంపై పరిశోధన విజయవంతంగా పూర్తి చేశారు. బిట్స్ – హైదరాబాద్ డాక్టరల్ అడ్వైజరీ కమిటీ సభ్యులైన డాక్టర్ అనుపమ్ భట్టాచార్య మరియు డాక్టర్ మానబ్ చక్రవర్తి వారి సూచనలతో ఎగ్జామినర్స్ అయినా డాక్టర్ ఉదయ్ కుమార్ %ణ% (ఎన్ ఐ టి సూరత్కల్ ) మరియు డాక్టర్ పవన్ కుమార్ (ఐ.ఐ.టి గౌహతి ) కి తన థీసిస్ ను పంపించడం జరిగింది. వారు థీసిస్ ను క్షుణ్ణంగా పరిశీలించి , సంతృప్తి చెంది, ఆమోదించడం జరిగింది. కాగా బొడ్డుపల్లి వెంకట శివ కుమార్ తండ్రి బాపట్ల కు చెందిన కీర్తిశేషులు బొడ్డుపల్లి వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి గతంలో పంచాయతీరాజ్ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొంది , అప్పట్లో మాజీ మంత్రి, బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు అయినా గాదె వెంకటరెడ్డి గారి పీ.ఏ గా పనిచేశారు. తరువాత ఎల్.ఎల్ .బి పూర్తి చేసి బాపట్ల బారసోసియేషన్ లో సభ్యులుగా కొనసాగుతూ బాపట్ల వాసులకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించి 2021లో మరణించారు. తండ్రి స్ఫూర్తితో బొడ్డుపల్లి వెంకట శివకుమార్ ఉద్యోగం చేస్తూ క్లిష్టమైన పీహెచ్డీ కోర్సును పూర్తి చేయటం గమనార్హం . తండ్రి కల నెరవేర్చడం చాలా ఆనందంగా ఉందని ఈ క్షణం ఆయన లేకపోవడం బాధాకరమని తెలిపారు. అంతేగాక ఎన్నో ఒడిదుడుకుల్లో తనకు తగిన ప్రోత్సాహం సహాయ సహకారాలు అందించిన తన భార్య బాలచంద్రిక తన డిగ్రీ సాధించడానికి పూర్తిగా దోహద పడిందని చెప్పారు. శివకుమార్ తన ఇద్దరు పిల్లలు అయినా హిమనీష్, శ్రేయాన్ష్ కూడా భవిష్యత్తులో మంచి పరిశోధన చేయగలరని ఆశిస్తున్నానని చెప్పారు. మానవాళికి ఉపయోగపడే శాస్త్రీయ పరిశోధనలు ఇంకా జరగాలని తన వంతు కృషిగా డాక్టరేట్ ను పొందడమే కాకుండా సమాజానికి సాధ్యమైనంత మేలు జరిగేలా కృషి చేస్తానని ప్రతిభ కలిగిన వారికి తగిన సూచనలు సలహాలు అందించి మంచి ఉద్యోగ అవకాశాలు అందించేటట్లుగా కృషి చేస్తానని డాక్టర్ శివకుమార్ తెలిపారు.

## చివరి ఆయకట్టుకు నీరు అందేదెలా?



**సుండుపల్లె-నవభూమి :** యర్రపురెడ్డి ఆదినారాయణరెడ్డి ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉన్నా కుడికాలువ భాగంలో ఉన్న రైతులకు నీరు అందని పరిస్థితి ఏర్పడింది. కుడికాలువకు పింఛా ప్రాజెక్టు నీటిని విడుదల చేశారు. కాలువకు సరిపడా నీరు విడుదల చేయకపోవడం ఒక సమస్య అ యితే పై ప్రాంతంలో రైతులు కాలువకు అ డ్డుగా చెత్తాచెదారం వేయడంతో చివరి ఆ యకట్టుకు నీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పింఛా ప్రాజెక్టు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ నా గేంద్రనాయక్ దృష్టికి తీసుకెళ్లగా కొంత మం ది రైతులు కాలువకు అడ్డంగా కంచెలాగా ఏర్పాటు చేసి తూములకు అధికంగా నీరు అందాలన్న ఉద్దేశ్యంతో చెత్తాచెదారం వేయడంతో దిగువ భాగానికి నీరు అందించలేకపోతున్నామన్నారు. ఇకపై కాలువలో సాగునీటికి అడ్డుకట్ట వేయాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు.

## సొంతింటి కలనెరవేర్చడమే సీఎం లక్ష్యం




**జమ్మలమడుగు-నవభూమి :** సొంతింటి కళను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవే ర్చుతాడని జమ్మలమడుగు టీడీపీ ఇన్చార్జి భూపేశ్రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు సంబంధించిన కార్యకర్తలు, ఇతరులతో ఆయన సమావేశమై మాట్లాడారు. 2019-24 సంవత్సరంలో ఇళ్లకు సంబంధించి ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీ, బీసీ కులాలకు రూ.50 వేలు, ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఐఎల్ చిన్న, పొన్నతోట మల్లి, బిర్రు సంతోష్ పాల్గొన్నారు. రంజాన్ తోఫా పంపిణీ జమ్మలమడుగు పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో సోమవారం రాత్రి పేద ముస్లింలకు టీడీపీ ఇన్చార్జి భూపేశ్రెడ్డి రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. రంజాన్ మాసం పురస్కరించుకుని స్థానిక నాయకులు వెంకటేశ్వర కాలనీకి చెందిన కొమెర్ల జాకీర్ ఏర్పాటు చేసిన రంజాన్ తోఫాను భూపేశ్రెడ్డి హాజరై అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి, కొమెర్ల మోదీన్, షేక్షావలిలున్నారు.

## 'పది' పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు ఎస్పీ



**రాయచోటి-నవభూమి :** అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్నాయుడు ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి సోమవారం రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఈవో డాక్టర్ సుబ్రమణ్యంతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం మాసాపేట జిల్లా పరిషత హైస్కూల్, లక్కిరెడ్డిపల్లె మోడల్ స్కూల్లో జరుగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు సెల్ఫోన్లు, స్మార్ట్వాచలు, పర్సులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేపపట్టారు. పరీక్షా కేంద్రాల్లో, చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరీక్ష ముగిసేంతవరకు జిరాక్స్, ప్రింటింగ్ సెంటర్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకంటున్నారన్నారు. పరీక్షలు కొనసాగుతున్నంతసేపు మొబైల్ పెట్రోలింగ్ బృందం నిరంతరం పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. పరీక్ష ముగిశాక ప్రశ్నా ప త్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చేయ్యడానికి పటిష్ట ఎస్కార్ట్ ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అ వాంఛనీయ సంటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీసుశాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. లక్కిరెడ్డిపల్లి: ఏపీ ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత ఉన్న త పాఠశాల, అలాగే బాలికల పాఠశాలలను అదనపు ఎసస్పీ వెంకటాద్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద జనం 100 మీటర్ల దూరంలో ఉండాలన్నారు.

## ఏపీఎం మురళిపై చర్యలు తీసుకోవాలి: సీఐటీయూ

**రాయచోటి-నవభూమి** తంబళ్లపల్లి నియోజకవర్గం బి. కొత్తకోట మండలం బడికాయలపల్లి-4వీవో సంఘమిత్ర భారతి పేరును ఆనలైనలో తొలగించిన గత ఏపీఎం మురళిపై చ ర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. సోమవారం సంఘ సభ్యులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడు తూ సభ్యులు తీర్మానం చేయకుండా అకారణంగా భారతి పేరును ఆనలైనలో తొలగించడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీంబాషా, జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్రెడ్డి, ఏఐటీయూసీ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి బత్తల వెంక్రమణ, సంఘమిత్ర భారతి పాల్గొన్నారు.